

మనం
కడప | అన్నమయ్య




# వినాయకస్వామి వేడుకల్లో రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు





నందలూరు సెప్టెంబర్ 19(మనం న్యూస్) నందలూరు మండలం అరవపల్లిలో వినాయక చవితి సందర్భంగా వినాయక పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ముగ్గుల పోటీలు, కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు హాజరై వినాయక స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ముగ్గుల పోటీలు, కబడ్డీ పోటీల్లో విజయం సాధించిన వారికి ఆయన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గడికోట వెంకటరెడ్డి , యల్లటూరు శివరామరాజు , సమ్మెట శివప్రసాద్ , చామంచి పెంచలయ్య , చామంచి హరి , మట్టి బాబు , తుంటి రమణయ్య స్థానిక నాయకులు, యువత, మహిళలు, భక్తులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో అరవపల్లిలో పండుగ వాతావరణం నెలకొంది.






# డాక్టరేట్ అందుకున్న శరత్‌కుమార్‌రాజు

## ఢిల్లీ సాహిత్య సేవ పురస్కార మండలి నుండి అవార్డు ప్రధానం

## న్యాయ సామాజిక సేవకులకు గుర్తింపుగా డాక్టరేట్ ప్రధానం



రాజంపేట సెప్టెంబర్ 19 (మనం న్యూస్)
రాజంపేట శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ అధినేత, వాకర్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ మ్యాగజైన్ ఎడిటర్ కొండూరు శరత్ కుమార్ రాజుకు న్యాయ, సామాజిక సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వము, నీతి అయోగ్/ ప్రణాళిక సంఘం చే ఆమోదించబడిన సాహిత్య సేవ అవార్డు కౌన్సిల్, ప్రపంచ సంస్కృతి, పర్యావరణ పరిరక్షణ కమిషన్ (వరల్డ్ కల్చర్ అండ్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ కమిషన్ – డబ్ల్యూ సి ఏ ఈ పి సి ) సహకారముతో శనివారము న్యూఢిల్లీ నేషనల్ సైన్స్ మ్యూజియం ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో డాక్టరేట్ ను ప్రధానం చేసింది. లిటరేచర్, విద్య, సామాజిక సేవలు, ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్, ఎక్సలెంట్ లీడర్షిప్ లను గుర్తించి ఈ అవార్డులకు సాహిత్య సేవ అవార్డు కౌన్సిల్ ఎంపిక చేసింది. వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్ చేస్తున్న కృషిని గుర్తించి వాకర్స్ ఇంటర్నేషనల్ కు జాతీయ గుర్తింపు లభించడం విశేషం. వాకర్స్ ఇంటర్నేషనల్ అందిస్తున్న విశిష్ట సేవకు గాను ఢిల్లీలోని సాహిత్య సేవ అవార్డు మండలి వారిని గుర్తించి, అందులో రాజంపేటకు చెందిన ఫౌండేషన్ సభ్యులు శరత్ కుమార్ రాజును ఎంపిక చేసి డాక్టరేట్ ప్రధానం చేయటం విశేషం . శనివారం ఢిల్లీలో జరిగిన సాహిత్య సేవ జాతీయ సదస్సుకు ప్రతినిధులను ఆహ్వానించింది. వాకర్స్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పి రవిరాజు ఈ సదస్సుకు ఆరుగురు పాలక సభ్యులను ప్రతిపాదించారు. వీరిలో వాకర్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ నుండి రాజంపేటకు చెందిన కొండూరు శరత్ కుమార్ రాజు న్యాయ, సేవా రంగాల్లో అందించిన సేవలకు గాను డాక్టరేట్ అందుకోగా, ఈ ఫౌండేషన్ చెందిన డాక్టర్ పి. రవి రాజు అంతర్జాతీయ రాయబారి పురస్కారం, డాక్టర్ కే రామానందం సాహిత్య సేవా రత్న అవార్డు, డాక్టర్ ఎం విజయలక్ష్మి నోబెల్ శాంతి మరియు అంతర్జాతీయ మహిళా ఐకాన్ అవార్డు, ఎస్ మురళీకృష్ణ సామాజిక సేవలో డాక్టరేట్, కోనేటి రవిరాజు డాక్టరేట్ అందుకున్నారు.




# రాజంపేట టీడీపీలో వలసల 'వైరస్'

**ఇతర పార్టీల నుంచి పెద్ద ఎత్తున టీడీపీలోకి..!**

**ఉన్న టీడీపీకార్యకర్తల భవిష్యత్తు ప్రశ్నర్థకం-పచ్చదండులో భగ్గుమంటున్న ముసలం!**

**బలపడుతున్నామా.. బలిపశువులవుతున్నామా? – అగ్రనేతల మౌనంపై అసంతృప్తి జ్వాలలు**

రాజంపేట మనం ప్రతినిధి సెప్టెంబర్ 19:
నిన్నటి దాకా ఉప్పు-నిప్పుగా సాగిన వైరం.. నేడు ఒకే గూటికి చేరిన వైనం. రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ రాజకీయ వాతావరణాన్ని వేడెక్కిస్తోంది. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యర్థి వైకాపా శిబిరం నుంచి ముఖ్య నేతలు, ద్వితీయ శ్రేణి నాయకులు వరుస కట్టి తెదేపా పంచన చేరుతుండటంతో స్థానికంగా తీవ్ర చర్చనీయాంశ మవుతోంది. సంఖ్యాబలం పెరుగుతోందని నాయకత్వం భావిస్తున్నా, ఏళ్ల తరబడి జెండా మోసిన క్షేత్రస్థాయి కార్యకర్త మాత్రం నైతిక స్థైర్యాన్ని కోల్పోతున్నాడు. రాజంపేట పాలిటిక్స్‌లో ఈ చేరికలు తెదేపాకు విస్తరణ బలాన్నిస్తాయా లేక అంతర్గత విభేదాల ముసలానికి దారితీస్తాయా అన్నది రాజంపేట రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

### కష్టకాలంలో జెండా మోసినోడు.. అధికారం రాగానే అనాదేనా..?

గడిచిన ఐదేళ్ల వైకాపా పాలనలో రాజంపేట నియోజకవర్గంలో తెదేపా కార్యకర్తలు ఎదుర్కొన్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. అక్రమ కేసులు, వ్యాపారాల్లో వేధింపులు, ఆస్తుల విధ్వంసాలు.. ఇలా అడుగడుగునా కక్షసాధింపు చర్యలను ఎదుర్కొని పార్టీని బతికించుకున్నారు. ఇప్పుడు కూటమి అధికారంలోకి రాగానే, నాడు తమను తీవ్ర వేధింపులకు గురిచేసిన వైకాపా నాయకులే దర్జాగా పచ్చ కండువాలు కప్పు కుంటుంటే నిజమైన టీడీపీ కార్యకర్తలు జరిగిన అన్యాయం నేటికీ జరుగుతూనే ఉందని స్పష్టంగా కనిపిస్తోంది. తమ కష్టాన్ని గుర్తించకుండా, ప్రత్యర్థులకు రెడ్ కార్పెట్ వేయడం ఏమిటంటూ పాత కాపులు అంతర్మథనం చెందుతున్నారు.

### 'రక్షణ' కోసమే పచ్చ గూటికి.. అక్రమాల భయంతోనే జంపింగ్‌లు..!

వైకాపా నుంచి వస్తున్న నాయకుల చేరికల వెనుక సైద్ధాంతిక నిబద్ధత గానీ, ప్రజాసేవ ఆలోచన గానీ ఏమాత్రం లేదనేది బహిరంగ రహస్యం. గత ప్రభుత్వ హయాంలో సంపాదించిన అక్రమ ఆస్తులను కాపాడుకోవడానికి, వ్యాపార సామ్రాజ్యాల పై నిఘా పడకుండా చూసుకోవడానికి, విచారణల భయంతోనే చాలా మంది 'రక్షణాత్మక రాజకీయాలు' మొదలు పెట్టారు. అధికారం ఉన్నచోటే తిష్టవేయడం అలవాటుగా మారిన నేతలు, తెదేపా ప్రభుత్వం రాగానే తమ భవిష్యత్తు కోసం గూడు మారారనే వాదన బలంగా వినిపిస్తోంది.

### రెండు వర్గాలుగా చీలిన తమ్ముళ్లు.. అంతర్గత కుమ్ములాటలు షురూ!

ఈ చేరికల వ్యవహారం రాజంపేట తెదేపాను నిలువునా రెండు వర్గాలుగా విభజించింది. "కేసులు పెట్టి వేధించిన వారిని పార్టీలోకి రానిచ్చే ప్రసక్తే లేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మాకు దక్కాల్సిన వార్డు, ఎంపీటీసీ, జడ్పీటీసీ టికెట్లను మాకే ఇవ్వాలని టీడీపీ కార్యకర్తలు, నాయకులు డిమాండ్ చేస్తున్నారు. నిన్నటి దాకా పార్టీని నాశనం చేసిన వారికి పార్టీ పదవులు, అధికార పదవులు కట్టబెడితే సహించేది లేదు" అని తెగేసి చెబుతోంది.

### చేరికలు టీడీపీ కి మేలంటున్నా మరో వర్గం

"రాజకీయాల్లో శత్రువును దెబ్బకొట్టాలంటే క్షేత్రస్థాయిలో వారి బలాన్ని లాగేసుకోవాలి. వైకాపాను పూర్తిగా ఖాళీ చేసి, 2029 నాటికి రాజంపేటను తిరుగులేని కోటగా మార్చాలంటే ఇతర నేతలను చేర్చుకోవడం వ్యూహాత్మకంగా అవసరం" అని సమర్థిస్తోంది.


### మున్సిపల్, స్థానిక పోరులో మైలేజీ.. పైచేయి సాధించే వ్యూహం..!


ప్రస్తుత రాజకీయ కోణంలో చూస్తే ఈ చేరికలు స్వల్ప కాలికంగా పార్టీకి ప్రయోజనం చేకూర్చే అంశాలే. రాజంపేట మున్సిపాలిటీతో పాటు మండలాల్లో వైకాపా ఓటు బ్యాంకును చీల్చడానికి, బలమైన సామాజిక వర్గాల నేతలను తమవైపు తిప్పుకోవడానికి ఇది పనికొస్తుంది. ప్రత్యర్థి పార్టీలో సమర్థ వంతమైన కేడర్ లేకుండా చేయడం ద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార తెదేపా ఏకపక్ష విజయాలను నమోదు చేయవచ్చనేది అధినాయకత్వ లెక్కగా కనిపిస్తోంది.

### పునాదులకే ఎసరు తెచ్చే ముప్పు.. సవాలుగా మారిన కేడర్ సమన్వయం..!

తాత్కాలికంగా పార్టీ బలపడినట్లు కనిపించినా, దీర్ఘకాలికంగా ఇది పార్టీ పునాదులకే ఎసరు తెచ్చే ప్రమాదం పొంచి ఉందని పలువురు విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. క్షేత్రస్థాయి లో దశాబ్దాలుగా నమ్ముకున్న కార్యకర్తకు నామినేటెడ్ పదవుల్లో గానీ, స్థానిక ఎన్నికల టికెట్లలో గానీ అన్యాయం జరిగితే.. వారు స్తబ్దుగా మారడం లేదా పరోక్షంగా సహాయ నిరాకరణ చేయడం ఖాయమని పలువురు అభిప్రాయ పడుతున్నారు. పాత-కొత్త నేతల మధ్య ఆధిపత్య పోరు పెరిగి, గ్రూపు రాజకీయాలు ముదిరితే రాజంపేటలో తెదేపా తన సొంత బలాన్నే దెబ్బ తీసుకున్నట్లవుతుంది. వలసల జోరుతో మైలేజీ సంపాదించాలనుకుంటున్న రాజంపేట నియోజకవర్గ టీడీపీ నాయకత్వం, అసంతృప్తితో రగులుతున్న అసలైన కార్యకర్తలను ఎలా శాంతింపజేస్తుందో వేచి చూడాలి.

# తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త చమర్తి రవీంద్రరాజు మృతి పట్ల ప్రగాఢ సంతాపం






రాయచోటి సెప్టెంబర్ 18(మనం న్యూస్): తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త చమర్తి రవీంద్ర రాజు గారు మృతి చెందిన విషయం తెలుసుకున్న రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు ఓదివేడు గ్రామంలోని రామాపురంలో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రవీంద్ర రాజు గారి మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేసి, ఆయన కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు.

ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం, ఆత్మస్థైర్యం ప్రసాదించాలని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు ప్రార్థించారు.

మండలంలోని ఒదివీడు గ్రామపంచాయతీ రామాపురం చెందిన తెలుగుదేశం పార్టీ వీరాభిమాని సి రవీంద్ర రాజు అంత్యక్రియలలో పాల్గొన్న మండల టిడిపి అధ్యక్షులు ఎం. భాను గోపాల్ రాజు, నాయకులు కార్యకర్తలు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న గ్రామస్తులు.



## వీఆర్ఏల నిరాహారదీక్షకు సంఘీభావం తెలిపిన వైసిపి నాయకులు

ముద్దనూరు, సెప్టెంబర్,19,మనం న్యూస్: తాసిల్దార్ కార్యాలయం ఎదుట గ్రామాల రెవిన్యూ సహాయకులు (వీఆర్ఏ) చేపట్టిన న్యాయమైన డిమాండ్ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని రిలే నిరాహాదీక్షలో పాల్గొన్న వీఆర్ఏలకు శనివారం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచుల ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలో పాల్గొని సంఘీ భావం తెలియజేశారు. వీఆర్ఏల న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి తక్షణమే డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రామరెడ్డి, శ్రీనివాసులు, నాయకులు, తిరుమలరెడ్డి, నాగమనాయుడు,రమణ యాదవ్,పరమేశ్వర్‌రెడ్డి, గోపాల కృష్ణయ్య, సూర్యమునీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


## అంగన్వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

– ఐసిడిఎస్ సూపర్ వైజర్ విజయకుమారి –




పెనగలూరు(సెప్టెంబర్ 19), మనంన్యూస్: పెనగలూరు మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో ఖాళీగా ఉన్న ఆయా పోస్టు లకు అర్హత ఉన్న మహిళలు దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని ఇండ్లూరు -1 (బీసీ–సీ), బెస్తపల్లి(ఓసి), తిరుమలరాజు పేట(ఎస్సీ –III), కొత్త దామనచర్ల(ఓసి), ఆర్. అప్పారాజుపేట (ఓసి), తిరుణంపల్లి(బీసీ –డీ) లలో రిజర్వేషన్ ప్రకారం ఖాళీలు ఉన్నట్లు చెప్పారు. ఈ నోటిఫికేషన్ గత సంవత్సరం నవంబర్ మాసం లోనే ఇచ్చారు అని కానీ అప్పట్లో జిల్లాల విభజన సందర్భంగా తాత్కాలికంగా నిలిపివేశారని మళ్ళీ ఇప్పుడు అవే పోస్టు లతో రీ నోటిఫికేషన్ ఇచ్చారని తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారు కూడా ఇప్పుడు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాల్సిందేనని పేర్కొన్నారు. అర్హత కలిగిన వారు ఈ నెల 21 నుండి అక్టోబర్ 01 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు చిట్వేలి సిడిపివో కార్యాలయంలో గాని, స్థానిక అంగన్వాడీ కేంద్రంలో గాని సంప్రదించాలన్నారు.

## డిబియన్ పల్లిలో వినాయక లడ్డూకు రూ.1.20 లక్షల ధర



రాజంపేట సెప్టెంబర్ 19(మనం న్యూస్): రాజంపేట మండలం డీబీఎన్ పల్లి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన వినాయక లడ్డూ వేలం పాట ఉత్సాహంగా సాగింది. ఈ వేలం పాటలో నాగినేని వరుణ్ సాయి (సన్నీ) రూ.1,20,000లకు లడ్డూను సొంతం చేసుకున్నారు.వేలం పాటలో భక్తులు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. లడ్డూను కైవసం చేసుకున్న నాగినేని వరుణ్ సాయి మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలో సుఖశాంతులు, సౌభాగ్యం వెల్లివిరియాలని కోరుకున్నారు. అనంతరం నాగినేని వరుణ్ సాయి కుటుంబ సభ్యులను గ్రామస్తులు సన్మానించారు. డప్పు వాయిద్యాలతో, బాణాసంచా కాల్చుతూ వారిని ఇంటి వరకు ఘనంగా సాగనంపారు.ఈ కార్యక్రమంలో సన్నపనేని బాపనయ్య, నాగినేని నాగేశ్వరరావు, మేడికొండు రవి, వెంకటేష్, రమేష్, నవీన్, దివాకర్, రాంబాబు, వేలూరు సురేష్, మేడికొండు రామయ్య, మురళి, సురేంద్ర, సుబ్బారెడ్డి,రాజగోపాల్‌రెడ్డితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిచెన్ వ్యవస్థ దేశానికే స్ఫూర్తిదాయకం

### ఎన్ఐసీడీసీ సీఈఓ, ఎండీ రజత్ కుమార్ సైనీ ప్రశంసలు

### ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన పోషకాహారం అందిస్తున్న జిల్లా కలెక్టర్‌కు ప్రశంసలు






కడప, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) : విద్యార్థులకు నాణ్యమైన, శుచికరమైన, పోషకాహారాన్ని అందించేందుకు కడప జిల్లా యంత్రాంగం అమలు చేస్తున్న స్మార్ట్ కిచెన్ విధానం దేశానికే స్ఫూర్తిదాయకంగా ఉందని నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఐసీడీసీ) సీఈఓ, ఎండీ రజత్ కుమార్ సైనీ ప్రశంసించారు. శనివారం వల్లూరు మండలం గంగాయపల్లె పీఎం శ్రీ ఏపీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న స్మార్ట్ కిచెన్‌ను రజత్ కుమార్ సైనీ, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి లతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో వారి వెంట జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, సబ్ కలెక్టర్ భావన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్మార్ట్ కిచెన్‌లో ఆహార పదార్థాల నిల్వ, వంట తయారీ విధానం, పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలు, విద్యార్థులకు భోజనం సరఫరా తదితర అంశాలను ఆయన పరిశీలించారు. అనంతరం స్మార్ట్ కిచెన్ నుంచి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని రజత్ కుమార్ సైనీ స్వయంగా రుచిచూశారు. భోజనం చాలా రుచికరంగా ఉందని, నాణ్యమైన వస్తువులను ఉపయోగించి ఆహారాన్ని తయారు చేయడం గర్వించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు రుచితో పాటు ఆరోగ్యానికి అవసరమైన పోషకాలు అందేలా భోజనం సిద్ధం చేయడం అభినందనీయమన్నారు. స్మార్ట్ కిచెన్ నిర్వహణ విధానం ఎంతో ఆకట్టుకునేలా ఉందని ఆయన పేర్కొంటూ.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించేందుకు ఇలాంటి వినూత్న విధానాన్ని అమలు చేయడం మంచి పరిణామమన్నారు. వినూత్న ఆలోచనలతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన పోషకాహారం అందిస్తున్న జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరిని ఆయన అభినందించారు. ఆహార తయారీ నుంచి విద్యార్థులకు అందించే వరకు పరిశుభ్రత, నాణ్యత, సమయపాలనకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు దోహదపడుతున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వేడి, పరిశుభ్రమైన, నాణ్యమైన పోషకాహార మధ్యాహ్న భోజనం అందించడంతో పాటు, భోజన సమయాన్ని విద్యార్థుల్లో మంచి అలవాట్లను పెంపొందించే అభ్యాస ప్రక్రియగా మార్చేందుకు ఏఎన్‌టీఎస్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. చేతులు శుభ్రం చేసుకోవడం, క్రమపద్ధతిలో భోజనం చేయడం, ఆహారాన్ని వృథా చేయకుండా చూడటం, భోజనం అనంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి అలవాట్లను విద్యార్థుల్లో పెంపొందిస్తున్నామని వివరించారు. స్మార్ట్ కిచెన్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు ఆహార తయారీ, సరఫరా ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని, విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో మురళి, స్మార్ట్ కిచెన్స్ జిల్లా నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ బడుల ప్రగతి అభినందనీయం

### కేంద్ర పరిశీలకులు రజత్ కుమార్ షైనీ ప్రశంస – ఒంటిమిట్ట, వల్లూరు పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు





ఒంటిమిట్ట సెప్టెంబర్ 19(మనం న్యూస్) : జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలల్లో సకల మౌలిక సదుపాయాల కల్పన, విద్యా ప్రమాణాల మెరుగుదలే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పకడ్బందీ చర్యలు చేపడుతున్నాయని జాతీయ పారిశ్రామిక నడవా అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, కేంద్ర పరిశీలకులు రజత్ కుమార్ షైనీ స్పష్టం చేశారు. శనివారం ఆయన జిల్లాలో సుడిగాలి పర్యటన చేపట్టారు. ఒంటిమిట్టలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేంద్రీయ విద్యాలయంతో పాటు, వల్లూరులోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలను విద్యాశాఖ ఉన్నతాధికారుల బృందంతో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణాల్లో అమలవుతున్న ప్రగతి పనులను అడుగడుగునా నిశితంగా పరిశీలించారు.

**21 రకాల వసతులపై ఆరా.. ప్రయోగశాలల పరిశీలన**

పీఎం శ్రీ పథకం కింద పాఠశాలల్లో చేపట్టిన దాదాపు 21 రకాల అభివృద్ధి పనుల నాణ్యతను కేంద్ర పరిశీలకులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అత్యాధునిక సైన్స్, కంప్యూటర్ ప్రయోగశాలలు, భాషా ప్రయోగశాల, గ్రంథాలయాలను సందర్శించి పరికరాల పనితీరును పరిశీలించారు. పాఠశాల ఆవరణలోని పోషక తోట, విద్యార్థుల క్రీడా మైదానం, సౌర విద్యుత్ వ్యవస్థ, భద్రతా నిఘా నేత్రాలైన సీసీ కెమెరాల పనితీరును, ప్రథమ చికిత్స గదులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' కార్యక్రమాల తీరుతెన్నులను ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.

**విద్యార్థుల చురుకుదనానికి కితాబు – ఉపాధ్యాయులకు దిశానిర్దేశం**

అనంతరం తరగతి గదుల్లోకి వెళ్లిన రజత్ కుమార్ షైనీ, విద్యార్థులతో కాసేపు స్నేహపూర్వకంగా సంభాషించారు. పాఠ్యాంశాలపై వారికున్న పట్టును, అభ్యసన సామర్థ్యాలను స్వయంగా ప్రశ్నలు అడిగి నిగ్గుతేల్చారు. విద్యార్థులు తడుముకోకుండా సూటిగా, స్పష్టంగా సమాధానాలు ఇవ్వడంతో వారి ప్రతిభాపాటవాలను మనస్ఫూర్తిగా ప్రశంసించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ.. కేవలం పరీక్షలకే పరిమితం కాకుండా నాణ్యమైన బోధనతో పాటు స్కౌట్స్ అండ్ గైడ్స్ వంటి సహపాఠ్య కార్యకలాపాలకు సమ ప్రాధాన్యమిచ్చి విద్యార్థులను సర్వతోముఖాభివృద్ధి దిశగా తీర్చిదిద్దాలని ఉద్బోధించారు. పథకం నిర్దేశిత లక్ష్యాలను నూటికి నూరు శాతం సాధించేందుకు అధికార యంత్రాంగం నిరంతరం పునరంకితం కావాలని ఆదేశించారు.

కేంద్ర పరిశీలకుల పర్యటన సందర్భంగా జిల్లా విద్యాశాఖ యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యా నిర్వహణ, శిక్షణ సంస్థ డైరెక్టర్ ప్రసన్న కుమార్, ఉపన్యాసకులు ప్రసాద్ రావు,సురేష్ కుమార్,పుల్లట రమేష్, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు శామ్యూల్, జిల్లా విద్యాశాఖాధికారి శంషుద్దీన్, సమగ్ర శిక్ష పథక సమన్వయకర్త అనురాధ, జిల్లా విద్యా పర్యవేక్షణ అధికారి డి. మహేశ్వర్ రెడ్డిలతో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు



## అగ్ని ప్రమాద బాధితులకు మానవత చిట్వేలీ శాఖ ఆధ్వర్యంలో రూ.33వేలు ఆర్థికసాయం

చిట్వేలి సెప్టెంబర్ 19 మనం న్యూస్: మానవత్వమే మాధవసేవగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆపదలో ఉన్న వారిని మేమున్నామంటూ సహకారం అందిస్తూ మానవత సేవలను విస్తరింపజేస్తూ వస్తుంది. మరో మారు మానవత్వం చాటుకుంటూ మండల కేంద్రమైన చిట్వేలి సింగనమల వీధికి చెందిన టంగుటూరు మస్తాన్ కు చెందిన పూరి గుడిసె గురువారం రాత్రి ప్రమాదవశాత్తు పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న మానవత సభ్యులు వారికి చేయూతనందిస్తూ మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ చిట్వేలి శాఖ ఆధ్వర్యంలో సంస్థ తరఫున 10,వేల రూపాయలు చెక్కును, అలాగే దాతల ద్వారా వచ్చిన 23, వేల రూపాయల నగదును మానవతా సభ్యుల ఆధ్వర్యంలో శనివారం బాధిత కుటుంబ సభ్యులకు



అందించడం జరిగింది. ఇంకను దాతల ద్వారా సహకారం అందితే తమ సహకారం అందిస్తామని, మానవతా ఎల్లవేళలా ఆ కుటుంబానికి తమ సహకారం ఉంటుందని వారికి హామీ ఇవ్వడం జరిగింది. అలాగే చిట్వేల్ కు చెందిన దొండ్లవాగు మధుసూదన్ కుటుంబ సభ్యులు 5,000 నగదును బాధిత కుటుంబ సభ్యులు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దొడ్లవాగు శ్రీనివాసులు, చైర్మన్ వీరాంజనేయులు, కో చైర్మన్ మునిరావు, కన్వీనర్ సాయిరాం, కార్యదర్శి సుబ్రహ్మణ్యం రెడ్డి, అడ్వైజర్ బోర్డు మెంబర్లు కావేరి చంద్ర, సభ్యులు కంచర్ల సుధీర్ రెడ్డి, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొప్పర్తి పారిశ్రామిక ప్రాంత పనులు గడువులోగా పూర్తి చేయాలి

**ఎన్ఐసీడీసీ సీఈఓ రజత్ కుమార్ సైని – రూ.1,006 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను అక్టోబర్ 2028 నాటికి పూర్తి చేయాలి**



కడప, సెప్టెంబర్ 19 మనం న్యూస్: కొప్పర్తి పారిశ్రామిక ప్రాంతంలో చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, పారిశ్రామిక పెట్టుబడులకు అనుకూలమైన ప్రపంచస్థాయి వసతులను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఐసీడీసీ) సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ రజత్ కుమార్ సైని తెలిపారు. శనివారం కడప సమీపంలోని కొప్పర్తి ఎన్ఐసీడీసీ పారిశ్రామిక ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జేసీ డా. నిధిమీనా, సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావనలతో కలిసి రజత్ కుమార్ సైని పరిశీలించారు. పారిశ్రామిక ప్రాంతంలో జరుగుతున్న మౌలిక వసతుల పనులను పరిశీలించిన అనంతరం గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పనుల పురోగతిని సమీక్షించారు. వివిధ పనుల ప్రస్తుత స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొప్పర్తి దక్షిణ భాగంలో 2,595.74 ఎకరాల విస్తీర్ణంలో పారిశ్రామిక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచస్థాయి పారిశ్రామిక వాతావరణాన్ని ఏర్పాటు చేయడం ద్వారా భారీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు స్థానికంగా పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రాజెక్టులోని అన్ని పనులను అక్టోబర్ 2028 నాటికి పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కొప్పర్తి పారిశ్రామిక కేంద్రం ద్వారా సుమారు రూ.8,860 కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉండగా, దాదాపు 54,500 మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. మొత్తం రూ.1,006 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో మౌలిక వసతుల పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో 51 కిలోమీటర్ల అంతర్గత రహదారులు, 93 కిలోమీటర్ల వర్షపు నీటి పారుదల వ్యవస్థ, 63 కిలోమీటర్ల తాగునీటి సరఫరా పైపులైన్లు, 15 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా 64 కిలోమీటర్ల మురుగునీటి తరలింపు వ్యవస్థ, 2 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో మురుగునీటి శుద్ధి కేంద్రం, 2 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో ఉమ్మడి వ్యర్థజల శుద్ధి కేంద్రం, 52 కిలోమీటర్ల విద్యుత్ తీగల మార్గాలు, 220 కేవీ, 33 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలు, వంతెనలు, ఇతర అవసరమైన పారిశ్రామిక మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. పారిశ్రామిక ప్రాంతంలో చేపట్టిన ప్రతి పనిని సంబంధిత శాఖలు సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రాజెక్టు లక్ష్యాలను నిర్ణీత గడువులోగా సాధించేలా చర్యలు తీసుకోవాలని రజత్ కుమార్ సైని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో మురళి, ఏపీఐఐసి డిప్యూటీ జెడ్ఎం కమలాకర్, పరిశ్రమల శాఖ అధికారులు, కొప్పర్తి పారిశ్రామిక వాడలోని వివిధ పరిశ్రమల యాజమాన్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ అందుకున్న శరత్‌కుమార్‌రాజు

**ఢిల్లీ సాహిత్య సేవ పురస్కార మండలి నుండి అవార్డు ప్రధానం – న్యాయ సామాజిక సేవకులకు గుర్తింపుగా డాక్టరేట్ ప్రధానం**



రాజంపేట సెప్టెంబర్ 19(మనం న్యూస్) : రాజంపేట శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ అధినేత, వాకర్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ మ్యాగజైన్ ఎడిటర్ కొండూరు శరత్ కుమార్ రాజుకు న్యాయ, సామాజిక సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వము, నీతి అయోగ్/ ప్రణాళిక సంఘంచే ఆమోదించబడిన సాహిత్య సేవ అవార్డు కౌన్సిల్, ప్రపంచ సంస్కృతి, పర్యావరణ పరిరక్షణ కమిషన్ (వరల్డ్ కల్చర్ అండ్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ కమిషన్ – డబ్ల్యూ సి ఏ ఈ పి సి) సహకారముతో శనివారము న్యూఢిల్లీ నేషనల్ సైన్స్ మ్యూజియం ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో డాక్టరేట్ ను ప్రధానం చేసింది. లిటరేచర్, విద్య, సామాజిక సేవలు, ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్, ఎక్సలెంట్ లీడర్షిప్ లను గుర్తించి ఈ అవార్డులకు సాహిత్య సేవ అవార్డు కౌన్సిల్ ఎంపిక చేసింది. వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్ చేస్తున్న కృషిని గుర్తించి వాకర్స్ ఇంటర్నేషనల్ కు జాతీయ గుర్తింపు లభించడం విశేషం. వాకర్స్ ఇంటర్నేషనల్ అందిస్తున్న విశిష్ట సేవకు గాను ఢిల్లీలోని సాహిత్య సేవ అవార్డు మండలి వారిని గుర్తించి, అందులో రాజంపేటకు చెందిన ఫౌండేషన్ సభ్యులు శరత్ కుమార్ రాజును ఎంపిక చేసి డాక్టరేట్ ప్రధానం చేయటం విశేషం . శనివారం ఢిల్లీలో జరిగిన సాహిత్య సేవ జాతీయ సదస్సుకు ప్రతినిధులను ఆహ్వానించింది.

వాకర్స్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పి రవిరాజు ఈ సదస్సుకు ఆరుగురు పాలక సభ్యులను ప్రతిపాదించారు. వీరిలో వాకర్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ నుండి రాజంపేటకు చెందిన కొండూరు శరత్ కుమార్ రాజు న్యాయ, సేవా రంగాల్లో అందించిన సేవలకు గాను డాక్టరేట్ అందుకోగా, ఈ ఫౌండేషన్ చెందిన డాక్టర్ పి. రవి రాజు అంతర్జాతీయ రాయబారి పురస్కారం, డాక్టర్ కే రామానందం సాహిత్య సేవా రత్న అవార్డు, డాక్టర్ ఎం విజయలక్ష్మి నోబెల్ శాంతి మరియు అంతర్జాతీయ మహిళా ఐకాన్ అవార్డు, ఎస్ మురళీకృష్ణ సామాజిక సేవలో డాక్టరేట్, కోనేటి రవిరాజు డాక్టరేట్ అందుకున్నారు.

# భక్తిశ్రద్ధలతో గణనాథుని నిమజ్జనం




ఒంటిమిట్ట సెప్టెంబరు 19 (మనం న్యూస్) ఒంటిమిట్ట రజక వీధిలో ఆర్ జే యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక స్వామి కి 6 రోజుల పాటు పూజలు నిర్వహించారు. పూజలందుకున్న గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు భక్తులు, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం గణనాథుడికి గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. యువత, మహిళలు, చిన్నారులు రంగులు చల్లుకుంటూ, బాణసంచా కాలుస్తూ, వినాయక భజనలతో సందడి చేశారు. భక్తుల జయజయధ్వానాల మధ్య గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, యువత, మహిళలు, చిన్నారులు, గ్రామస్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. డీజే పాటల నడుమ స్వామివారి గ్రామోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. కళాకారులు ప్రదర్శించిన కోలాటాలు, నాటకాలు భక్తులను మంత్రముగ్ధులను చేసింది.



# దళిత ఒంటరి మహిళకు పింఛన్ నిరాకరణ దారుణం

**‘దళితులు వస్తే పనులు చేయాలా?’ అంటూ దురుసు ప్రవర్తనపై ఆగ్రహం: కలెక్టర్ చర్యలు తీసుకోవాలి**



సిద్ధవటం సెప్టెంబర్ 19(మనంన్యూస్): అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తున్నా క్షేత్రస్థాయిలో అధికారులు నిరుపేద దళితులను దగా చేస్తున్నారని రాజంపేట నియోజకవర్గ టీడీపీ మహిళా నాయకురాలు కోటపాటి సుబ్బమ్మ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒంటిమిట్ట మండలం మల్లేశ్వరపురం గ్రామానికి చెందిన దళిత ఒంటరి మహిళ చెరువుపల్లి సావిత్రమ్మకు పింఛన్ మంజూరు చేయకుండా వేధింపులకు గురిచేస్తున్న ఒంటిమిట్ట తహశీల్దార్ వైఖరిపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఉప్పరపల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మల్లేశ్వరపురానికి చెందిన చెరువుపల్లి సావిత్రమ్మ (55) నిస్సహాయ స్థితిలో ఒంటరిగా జీవిస్తోందని తెలిపారు. ఆమెకు భర్త, పిల్లలు లేరని, ఆధార్, రేషన్ కార్డులలో కూడా భర్త పేరు లేదని వివరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 50 ఏళ్లు దాటి ఒంటరిగా జీవిస్తున్న మహిళకు సామాజిక భద్రతా పింఛన్ పొందే పూర్తి హక్కు ఉన్నప్పటికీ, అధికారులు ఉద్దేశపూర్వకంగా అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. పింఛన్ దరఖాస్తుకు తప్పనిసరి అయిన ‘ఒంటరి మహిళా ధ్రువీకరణ పత్రం’ కోసం బాధితురాలు ఒంటిమిట్ట తహశీల్దార్ కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా అధికారులు కనికరం చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పైగా సర్టిఫికెట్ అడిగినందుకు “దళితులు మీరు వస్తే మేము పనులు చేయాలా?” అంటూ సిబ్బంది, అధికారులు కులవివక్షతో మాట్లాడటం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో కూర్చుని అణగారిన వర్గాల పట్ల ఇంత అహంకారపూరితంగా వ్యవహరించడం క్షమార్హం కాదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా యంత్రాంగానికి స్పష్టమైన డిమాండ్లు చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని, పేద మహిళను మానసిక క్షోభకు గురిచేసి కుల వివక్ష చూపిన ఒంటిమిట్ట తహశీల్దార్‌పై సమగ్ర విచారణ జరిపించి, వెంటనే విధుల్లోంచి తొలగించాలి (సస్పెండ్ చేయాలి). బాధితురాలు చెరువుపల్లి సావిత్రమ్మకు ఎటువంటి కొర్రీలు పెట్టకుండా వెంటనే ‘ఒంటరి మహిళ సర్టిఫికెట్’ జారీ చేసి, పింఛన్ మంజూరు చేయాలి. అధికారులు వెంటనే స్పందించి బాధితురాలికి న్యాయం చేయకపోతే, తెలుగు మహిళ విభాగం ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాలతో కలిసి ఒంటిమిట్ట తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, దళితులకు న్యాయం జరిగేంత వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు.

# ఘనంగా కోటవిధి వరసిద్ధ వినాయక నిమజ్జనం



ప్రొద్దుటూరు మనం న్యూస్ (19) ఘనంగా గణనాథుల నిమజ్జనం భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు ముగింపు దశకు చేరుకోవడంతో గణేశ్ నిమజ్జనోత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో జరుగుతున్నాయి. ప్రొద్దుటూరు కోటవీధిలో వినాయకుడు ప్రధాన వీధుల గుండా ‘జైబోలో గణేష్ మహారాజ్‌కి జై’ నినాదాలు, మంగళవాయిద్యాలు, యువత డ్యాన్సుల నడుమ కోలాహలంగా సాగింది.. ?ప్రత్యేక ఆకర్షణగా కోటవీధి వినాయకుడిని మహాగణపతి నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనంతరం బొజ్జ గణపయ్య విగ్రహాన్ని ట్రాక్టర్లో ఎక్కించి, చెక్కభజనలు, కేరళ డప్పు వాయిద్యాలు, బాణాసంచా పేలుళ్ల మధ్య రంగులు చల్లుకుంటూ పురవీధుల్లో వినాయకుని గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. చెరువులు, నదులు కలుషితం కాకుండా మట్టి వినాయక విగ్రహానికి ప్రాధాన్యత ఇచ్చారు. భక్తులు వేలాదిగా తరలి వచ్చి బొజ్జ గణపయ్యను దర్శించు కుని, భక్తులు ఆనందోత్సా హాల నడుమ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు ఆసం, నిశిత్ రెడ్డి, సిగే, విష్ణువర్ధన్ రెడ్డి, నాని, శ్రీకాంత్‌రెడ్డి, లోకి, శబరి, సాయి, తేజ తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు హయాంలోనే అభివృద్ధి సంక్షేమం

**ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్**

**ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్**

గూడూరు, మనంన్యూస్; కోట/చంద్రబాబు హయాంలోనే ప్రజలకు అభివృద్ధి సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోట మండలం ప్రజా దర్బార్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా శనివారం ఎంపీడీవో కార్యాలయం నందు పలు సమస్యలతో వచ్చిన ప్రజల నుండి వారి సమస్యల అర్జీలను తీసుకుని సంబంధిత అధికారులకు తెలిపి వారి సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.